# ప్రతిఘటన

## అవధానుల సుధాకరరావు

ఆ ఊరిపేరు నూకలపల్లి..అదొక కుగ్రామం... నాగరికతకి దూరంగా, ప్రభుత్వం వారి అభివృద్ధి పథకాలకి నోచుకోకుండా, ఎంతో వెనకబడి వున్న ప్రాంతం అది. మన రాష్ట్ర పటంలోనే కాదు జిల్లా 'మేప్'లోనే నూకలపల్లి చిరునామా కన్పించదు. సరైన రవాణా సౌకర్యం లేదు. గౌరిదేవి పేట దగ్గర బస్సుదిగి, అడవిదారి గుండా ఐదుమైళ్ళు నడిస్తే గాని నూకలపల్లి చేరుకోలేం.

రామిరెడ్డి... ఆ వూరికి పెద్దతలకాయ. అతని మాట శిలాశాసనం. ఆ వూరి ప్రజలందరికీ ఆయన తీర్పు శిరోధార్యం.

ఆరోజు నూకలపల్లికి ఎవరైనా జనాభా లెక్కల సేకరణ పనిమీద వచ్చినట్లయితే, వారి పని సులభమవుతుంది. యిల్లిల్లూ తిరిగి, వివరాలు రాసుకునే శ్రమ లేకుండా 'ఒకచోట' కూర్చుని, ఆ వూళ్ళో నివసిస్తున్న తలల్ని లెక్కించుకోవచ్చు 'ఆచోటు' రామిరెడ్డి నివాసం. ఆ వూరు మొత్తానికి ఆయనదే పెద్దిల్లు. ఇంటిముందు ఎత్తయిన అరుగులున్నాయి. వాటిమీద కుర్చీలు వేసి వున్నాయి. రామిరెడ్డితోపాటు... పెద్ద మనుషులనబడే మరికొందరు వ్యక్తులు ఆ కుర్చీలల్లో ఆసీనులయి వున్నారు. విశాలమైన ఖాళీజాగా ఆ ఊరి జనంతో నిండి వుందా రోజు. కొందరు పిల్లలు చెట్ల కొమ్మల మీద కెక్కి కూర్చున్నారు. మరికొందరు గోడలమీద కెక్కారు. అందర్లోను ఉత్కంఠ. రామిరెడ్డి విలాసంగా మీసం దువ్వి, తన పక్క కుర్చీలో కూచుని వున్న వ్యక్తిని పరికించి చూసేడు. ఆ చూపులో మురిపెం కన్న ప్రేమ తొణికిసలాడేయి. అతని పేరు 'పాపి'రెడ్డి. కన్నవాళ్లు పెట్టిన పేరుని సార్థకం చేసుకోడానికి శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నాడు. గుంపులో వున్న పడుచుపిల్లల్ని మహోకసిగా చూస్తున్న పాపిరెడ్డి నెమ్మదిగా దృష్టి మళ్ళించేడు. నూకల పల్లిలో ఏ సమస్య వచ్చినా, ఏ గొడవ తలెత్తినా పంచాయితీ జరిపి, తీర్పు నివ్వడం రామిరెడ్డి వంతు. ఆ ఊరి జనమంతా ఆయనింటిముందు పోగవడం కొత్తేమీకాదు. కాని ఈ రోజు జరిగిన సంఘటన కొత్తది వింతయినది.

ఆ గుంపు మధ్యలో పదేళ్ళ వయసున్న సామిగాడు..తాళ్ళతో చెట్టుకి కట్టివేయబడి వున్నాడు. వాడి పక్కనే చేతులు కట్టుకుని, దీనంగా నిలబడివున్నాడు వాడి తండ్రి పోచయ్య. సామిగాడి కళ్ళలో భయం వ్యక్తమవుతోంది. తనేం తప్పు చేసాడు.. గుడిదగ్గర నేస్తాలతో ఆడుకుంటుంటే లాక్కువచ్చి ఇలా కట్టిపడేసారు. పులినోటికి ఆహారం కాబోతున్న లేడికూనలా వుంది వాడి పరిస్థితి. ఏరా పోచిగా! నువ్వు చెప్పుకోవలసిందేమయినా వుందా?" అవకాశమిస్తూ అడిగేడు రామిరెడ్డి. పోచయ్య వినయంగా చేతులు జోడించేడు. "దొరా!" నీరసంగా ధ్వనించింది గొంతు. "పసి పోరడు. తెలియక ఏదో సేసిండు. ఈ పాలికి మన్నించొది లేయండి దొరా!" వేడుకొన్నాడు.

"ఎర్రోడా! నాసేతిలో ఏవుంది సెప్పు! చెమించినా..శిచ్చించినా..అంతా ఆ దేవుడి సంకల్పం.." తనలో ఆ భగవంతుడి 'అంశ' వున్నట్లుగా చెప్పాడు రామిరెడ్డి., అప్పటిదాకా చెట్టు కొమ్మ మీదుండి, ఇదంతా చూస్తున్న రెండు కాకులు "ఇదంతా రాజకీయం! ఈ తలనెప్పి మనకెందుకని రివ్వున ఎటో ఎగిరిపోయాయి. మీ గొడవేదో మీరు పడండి" అని మబ్బుల చాటు కెళ్ళిపోయాడు సూర్యుడు. ఆ జనసందోహంలో నిలబడి వుంది ఓ ఆడమనిషి. పేరు యాదమ్మ. ఆమె పోచయ్యకి పెళ్ళాం. సామిగాడికి జన్మనిచ్చిన తల్లి. జరిగిన సంఘటన ఆమెకీ తెలుసు. ఆరోజు ఉదయం తను తన మొగుడు పనిలోకి వెళ్ళారు. సామిగాడు తన ఈడు పిల్లల్తో చేరి, దాగుడు మూతలాట ఆడుకుంటున్నాడు. ఆటలో ప్రతిసారీ వాడే ఓడిపోతున్నాడు. అందరికీ తనే దొంగగా దొరికిపోవడం వాడికి ఉక్రోషాన్ని కలిగించింది. పట్టుదల పుట్టింది. ఈ మారు ఎలాగైనాతాను అవుట్ కాకూడదు. ఎవ్వరికీ తెలియని, ఓ సురక్షిత ప్రదేశంలో దాగోవాలి. ఈ ఆలోచనతో అప్రయత్నంగా గుడి దిక్కుకి పరుగెత్తాడు. తలుపులు తెరిచేవున్నాయి. మరో వూహాకి తావివ్వక, నేరుగా గర్భగుడిలోకెళ్ళి దేవుని వెనుక నక్కాడు. ఆ పసివాడి కోరిక తీరింది. ఈ సారి ఇంకెవరో ఓడిపోయారు. పిల్లల కేకలు, కేరింతలలో ఈ విషయం నిర్ధారించుకుని, విజయోత్సాహంతో ఇవతలి కొస్తుంటే పూజారి కంట బడ్డాడు. అతని చేతిలోని పూలసజ్జ అప్రయత్నంగా నేలజారింది. నోరు తెరచుకుంది.

యాదమ్మ ఆ ఘోరం చూళ్ళేక స్పృహ కోల్పోయింది. రామిరెడ్డి దృష్టి 'గూడెం' ప్రజలమీదకు మళ్ళింది. వాళ్ళంతా ఒక జట్టుగా, ఊరి ప్రజలకి దూరంగా నిలబడి వున్నారు.

నూకలపల్లిలో ఆగష్టు 15, గాంధీపుట్టిన రోజయిన అక్టోబర్ 2 లాంటి జాతీయ ప్రాముఖ్యతా రోజుల్ని ఎంతో అట్టహాసంగా జరుపుతుంటారు. రంగు కాగితాల తోరణాలు ఊరంతా కన్పిస్తాయి. మైకులో దేశ భక్తి గీతాలు విన్పిస్తుంటాయి. ఎవరో ఓ రాజకీయ నాయకుడొచ్చి తన వాగ్ధాటిని ప్రదర్శిస్తాడు. "మన మందరం భారతీయులం. మనమంతా ఒక్కటే. కుల, మత భేదాలు మన మధ్యలేవు. అవన్నీ మనం సృష్టించుకున్నవే..." ఎంతో వినసొంపయిన ఈ మాటలన్నీ ఉపన్యాసాల్లోనే. స్టేజీ దిగేక వారి కవేవీ గుర్తుండవు. నూకలపల్లిలో తక్కువ కులస్థులున్నారు. వారు హీనంగా చూడబడుతున్నారు. వాళ్ళు అంటరాని వాళ్ళట. అందుకని వారికోసం ఊరిబయట హరిజన కాలనీ నిర్మించేరు. ఊళ్ళో బావినీళ్ళువార్కి దక్కనీయడంలేదు. దేవాలయంలోకి ప్రవేశంలేదు. వీటికి మాటికి గ్రామంలోపలికి కూడా రావొద్దన్నారు.

ఇలాంటి నియమ, నిబంధనలున్న నూకలపల్లో ఈ రోజువాటికి ఉల్లంఘన జరిగింది. ఓ హరిజన కుర్రాడు దేవుడి గుళ్ళోకి ప్రవేశించడమేకాక, విగ్రహాన్ని తాకి అపవిత్రం చేసాడు. ఈ వార్త క్షణాల మీద కార్చిచ్చులా ఊరంత ప్రాకిపోయింది. గగ్గోలు పుట్టింది. వెంటనే విచారణ మొదలయింది. చిన్న పెద్ద ముసలి ముతక నూకలపల్లిలోని ప్రజలంతా రామిరెడ్డి యింటి ఆవరణకి చేరుకున్నారు. పోచయ్య కేసి తేరిపార చూసేడు రామిరెడ్డి. కులం తక్కువ నాకొడక అనుకున్నాడు కసిగా మనసులోనే. అతనిది చాలా గొప్ప రాజకీయం. ఎదుటివాడు తనకి శత్రువయినా వాడిమీద పీకల్దాకా కోపంవున్నా దాన్ని డైరక్టుగా ఎప్పుడూ బయటపెట్టడు.

"రెడ్డిగారూ!... విషయం త్వరగా తేల్చండి. నేను టౌను కెళ్ళే పనుంది.." మున్సబు తొందర చేసాడు. యాభయి ఏళ్ళ వయసొచ్చినా, తాతగారి హోదానందుకున్నా ఆయన ఇంకా శృంగార పురుషుడే. సుమిత్ర తను వుంచుకున్న ఆడది. అక్కడ తన రాకకోసం ఎదురు చూస్తూవుంటుంది. ఇవ్వాళ డ్యూ డేట్. అదీ ఆయన ఆత్రం.

"ఓర్నీ అసాధ్యం గూలా!... ఇది ఆషామాషీ ఎవ్వారంగాదు! కాస్త ఓపిక పట్టవయ్యా, మగడా!!" అని అతడ్ని మందలించి, పోచయ్య నుద్దేసించి అన్నాడు.

"మాడ్రా... పోచిగా! తప్పుకి చిన్నా, పెద్ద లేదు. ఎవరు చేసినా శిక్షనుభవించాల్సిందే. పైగా నీ పోరడు చేసిందేవిటి..? మేమే అల్లంత దూరాన్నిలబడి భయ, భక్తులతో దణ్ణవెట్టుకునే దేవుణ్ణి తాకి, మైలపరచాడా నీ కొ...డు...కు! దేవుడంటే నాకు శానా భక్తుంది. నీ కొడుకు చేసిన ఈ అపరాధాన్ని అంత తేలిగ్గా క్షమించలేను.

"బాబూ పాపిరెడ్డి! నీ అభిప్రాయం ఏమిటి..?" అంటూ, పక్కనే కూచుని వున్న కొడుకుని అభిప్రాయమడిగేడు. అవును మరి! ఇప్పట్నుంచే వాణ్ణి తయారుచెయ్యాలి. తన తర్వాత ఆ ఊరిని ఏలేది వాడేకదా!

పాపిరెడ్డి చూపులు గుంపులో వున్న యాదమ్మ మీదకు

మళ్ళాయి. కాయ కష్టంతో పటిష్టంగా తయారైంది ఆమె శరీర సౌష్టవం. ముప్ఫయి ఏళ్ళ యవ్వనం పొగరుగా చిందులేస్తోంది ఆమె శరీరపు అణువణువులో. కసిగా క్రింది పెదవి కొరికేడు... తనకి లొంగక, ఎదురు తిరిగిన ఆడది అదొక్కటే. అంతట్తో ఆగలేదు. ఓరోజు చెయ్యి పట్టుకోబోతే వెనక, ముందు చూడక, తన చెంప పగలగొట్టింది. నీ పొగరేమిటో ఈ రోజు చూస్తా!

"నాన్నగారు! మీకెలా న్యాయమనిపిస్తే అలా చెయ్యండి".అన్నాడు. తనకి తెలుసు. తండ్రి ఈ విషయం ఊరికే ఒదిలిపెట్టడని.

గుడిపూజారి, మున్సబులాంటి పెద్దమనుషులు అడుగులువెయ్యాల... అంటూ 'శిక్ష' ఏమిటో చెప్పాడు. పోచయ్య వణికి పోయ్యాడు. పది కొరడా దెబ్బలు.

"ఒద్దు దొరా! వాడు పసోడు... తట్టుకోలేడు తమరు గొప్పోళ్ళు... దయచూపండి... పెద్ద మనసుతో వాడి తప్పు కాయండి దొరా! వాణ్ణి ఒగ్గేయండి సామీ.." అంటూ బ్రతిమాలేడు. రామిరెడ్డి విన్పించుకోలేదు. అతడు చేసిన నిర్ణయంలో మార్పులేదు.

"ఈ పాలికి ఇదిలా జరగాల్సిందే. దేవుడన్నా, పెద్ద మనుషులన్నా మీకు భయ, భక్తుల్లేకుండా పోతున్నాయరా! శిక్షలేకుండా ఒదిలేస్తే మీకింకా అలుసయిపోతుంది.

ధైర్యం చెయ్యరని అతనికి పూర్తి నమ్మకం. అయితే అతని మనసులో వున్నదేమిటి? అతని కోపానికి కారణం!! వుంది ఎప్పట్నుంచో ఒక విషయం పొగలా రాజుకుంటూ, అతడి మనశ్శాంతిని దూరం చేస్తోంది.

మనది లౌకిక రాజ్యం. కుల, మత భేదాలు లేవని రాసుకున్నాం రాజ్యాంగంలో. మళ్లీ ఆ రాజ్యాంగమే కొన్ని వెనకబడ్డ కులాల వాళ్ళకి ప్రత్యేక సదుపాయాలు కల్పించింది. అవే రిజర్వేషన్లు. చదువుల్లో వుద్యోగాల్లో వాళ్ళకి ప్రత్యేక కేటాయింపులున్నాయి. అలాగే



మద్దతిచ్చారు. రామిరెడ్డి కొద్దిసేపు ఆలోచించేడు.

"ఒరేయ్ పోచయ్యా!.. నీకొడుకు ఈ రోజిలాగ చేసినాడంటే నీ తప్పుకూడా వుంది. వాడికిప్పుడు విధించబోయే శిక్షని నీ చేతులమీదగా, నువ్వే రేపున్నుంచి మా యిళ్ళలోకి వస్తారు. మాతోపాటు బంతి భోజనాలకి తయారవుతారు.." చెప్పాడు రామిరెడ్డి. నిజానికలా జరగదని, ఆ నోరులేని, బదుగు ప్రజలు అంత

మాకలపల్లి 'సర్పంచ్' పదవిని కూడా రిజర్వ్‌డ్‌గా మార్చి వెనకబడిన కులాల అభ్యర్థిని ఆ హోదాలో నిలబెట్టాలని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు వార్తలందుతున్నాయి. అదే జరిగితే? తమ నోట్లో మట్టే. ఇన్నాళ్ళు ఆ పదవిని తమ వంశంలోవారే ఏలుతూ వచ్చేరు. ఇప్పుడా అధికారం తమ గుప్పిట్లోంచి

జారిపోతోందా? తన తర్వాత ఆ సీటుని తన కొడుక్కి అప్పగించాలనుకుంటున్నాడు తను. కాని ఆ అవకాశం వుంటుందా? ఈలోపల ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చేస్తే ఈ సన్నాసుల్లో ఎవడో ఆ కుర్చీ ఎక్కుతాడు. ఊరి మీద అధికారం చలాయిస్తాడు. అప్పుడు తాము వాళ్ళముందు చేతులు కట్టుకుని నిలబడాలి. హరి ఆజ్ఞలు శిరసావహించాలి. ఈ ఆలోచన ముల్లులా గుచ్చుతోంది. బాధపెడుతోంది. ఇప్పుడు జరిగిన ఈ సంఘటనని అవకాశంగా తీసుకుని తన మనసులో మంట చల్లార్చుకుంటున్నాడు రామిరెడ్డి.

"పోచయ్యా! నీకు రెండవకాశాలిస్తున్నాను. ఏది ఎంచుకుంటావో నీ యిష్టం! ఒకటి శిక్ష నీ చేతులమీదగా జరిపేవా సరేసరి! పద్దెబ్బలతో నీ కొడుకు బయటపడతాడు.

"నేనా పన్చెయ్యలేను దొరా! నాకు చేతులు రావు"

"సరే అయితే! ఆ పనేదో మేమే చేసేస్తాం. అయితే శిక్ష పెరుగుద్ది. పదికాదు పదిహేను దెబ్బలు యిష్టమేనా?"

పోచయ్య విలవిల్లాడేడు. తనకి ఒక్కగానొక్క కొడుకు. లేకలేక ఎంతోకాలానికి పుట్టేడు. ఏనాడు ఒక్క చిన్న దెబ్బ కొట్టలేదు. ఈ రోజు పది కొరడా దెబ్బలు కొట్టాలా? హమ్మో!" అలా చెయ్యలేకపోతే మరో ఐదు దెబ్బలు ఎక్కువ తినాలి వాడు. అదీ తనకి యిష్టం లేదు. వాడి ప్రాణమెంత? వాడెలా తట్టుకుంటాడు.

"ఒద్దుదొరా? ఆ పన్చెయ్యకండి. కావాలంటే నన్ను కొట్టండి. పదిహేనుకాదు ఇరవై యాభై... ఎన్నైనా. మీ చేతులు నొప్పిపుట్టేదాకా మీ చేత నేను దెబ్బలు తింటాను దొరా!"

"శభాష్! నీ తండ్రి ప్రేమకి శానా సంతోషంగా వుండాదిరా, పోచయ్యా! దెబ్బలకి నీ కొడుకు కంది పోతాడని ఎంత ఇదవుతున్నావురా? వాడు రేపు పెద్దోడయి. పెళ్ళిచేసుకుని, శోభనం గదిలో కెళ్తుంటే అయ్యా! నా కొడుకు అమాయకుడు వాడికేం తెలీదన్చెప్పి నువ్వే దూరిపోయ్యి తలుపు బిగించేసుకుంటావా ఏమిటి?" అతని మోటుసరసం అక్కడున్న ప్రజలెవ్వరికీ నచ్చలేదు. పోచయ్యకి ఒళ్లు మండింది. కాని పేదవాని కోపం అంతర్గతమే! యాదమ్మ అసహ్యంతో తుపుక్కున నేలమీద ఊసింది. "డాడీ తొందరగా కానిచ్చెయ్యండి" తొందర చేసాడు పాపిరెడ్డి. అతనికి అలసటగా వుంది. రాత్రంతా నిద్రలేదాయె మరి. పట్నం నుండి తెచ్చుకున్న పిల్లతో ఖుషీచేస్తూ మందు కొడుతూ వుంటేనే రాత్రి కరిగిపోయి, భళ్ళున తెల్లారింది. యువరాజుగారు ఆదేశించేరు. రామిరెడ్డి ఇక క్షణం కూడా వృధా చెయ్యలేదు. మదించిన సింహంలా లేచి నిలబడి వరవరా మెట్లుదిగి క్రింది కొచ్చాడు. పాలేరు కొరడా చేతికందిచ్చాడు. రామిరెడ్డి కాళ్ళా, వేళ్ళాపడి వేడుకుంటున్న పోచయ్యని కదలకుండా బలంగా పట్టుకున్నాడు. రామిరెడ్డి చేతుల్లోంచి కొరడా పైకిలేచి,. 'ఛెళ్ళు' మనే శబ్దంతో బలంగా సామిగాడి లేత శరీరాన్ని ముద్దాడింది. 'అమ్మా..' సామిగాడి గొంతులోంచి కేక బయటకు రాకముందే మరో దెబ్బ ఇంకో దెబ్బ మొత్తం ఐదు. ఆ తరువాత ఐదు దెబ్బలు తన వారసుడు పాపిరెడ్డికి... అతను కసికొద్దీ సామిగాడి శరీరాన్ని హింసించేడు. ఒక్కో దెబ్బ కొడుతూ యాదమ్మ కేసి చూడసాగేడు. ఆనాడు ఆమె తనని కొట్టిన చెంపదెబ్బకి ఈ రోజిది భలే అవకాశం. ఆమె కళ్ళలో నీళ్ళు తిరుగుతుంటే పాపిరెడ్డి కెంతో తృప్తిగావుంది. ఆఖరుగా పూజారి కొరడా అందుకుని తన ఒంతు ఐదు దెబ్బల్ని కొట్టి రామిరెడ్డికి విధేయుణ్నని పించుకున్నాడు. అతను రామిరెడ్డి ఏం చెబితే అది చేస్తాడు. కూతురు పెళ్ళి చేయడానికి అప్పుకోసం వెళ్ళినప్పుడు రామిరెడ్డి—

"అలాగే! మరి నువ్వు తాకట్టేం పెడతావు?" అని అడిగేడు.

"నా తల" అన్నాడు పూజారి.

"పిచ్చాడా! నీ తల నాకిచ్చేస్తే నీ ప్రాణం పోతుంది. అప్పుడు నా అప్పెలాగ తీరుస్తావ్?" అన్చెప్పి, తన కోరిక బయట పెట్టాడు.

"నీకెంత డబ్బు అవసరం శాస్త్రి""పదివేలు"

"ఆ అప్పు తీర్చగల స్థోమత నీకు లేదని నాకు తెల్సు! ఆ డబ్బు నాకు తిరిగి ఇవ్వనక్కర్లేదు. ఉచితంగా తీసేసుకో. కాని నువ్వో పన్చెయ్యాలయ్య".

"ఏమిటది చెప్పండి"' ఆనందపడ్డాడు తను.

"ఏం లేదు నా పెళ్ళాం పోయి రెండేళ్ళవుతోందా. అప్పట్నుంచి రాత్రుళ్ళు కష్టంగా వుంటోంది పంతులూ! నిద్ర పట్టడం లేదు సరిగ్గా! కోర్కెలు బుసలు గొడ్తున్నా మళ్లీ పెళ్ళాడే వయసు కాదాయె. కొడుక్కి పెళ్ళి చేయాల్సిన ఈ వయసులో నేను పెళ్ళికొడుకు నవుతానంటే లోకం నవ్విపోదు? కాబట్టి నువ్వో పన్చెయ్య. నీ కూతురి పెళ్ళికింకా నెల్రోజులు పైంవుందన్నావుకదా! నేనీరోజే డబ్బిస్తున్నాను కనుక ఆ పెళ్ళేదో ఇవ్వాళే చేసావనుకో. ఈ నెల్రోజులు నేన్నీ 'టెంపరొరీ' అల్లుడిగా వుంటాను" అన్నాడు. పూజారి అప్పుడు మూగవాడయ్యాడు. రామిరెడ్డి ఆ పిల్లని పీల్చి పిప్పిచేసాడు. వయసు కుర్రాడిలా పోయిన యవ్వనాన్ని తిరిగి తెచ్చుకుని మరీ సుఖపడ్డాడు. ఆ తర్వాత ఎక్కువ కట్నంతో ఆ పిల్ల అత్తవారింటికి వెళ్ళిపోయింది. చరిత్ర తిరగేస్తే ఇలాంటివే ఎన్నో కథలు బయటపడ్తాయి. రామిరెడ్డి జీవితంలోంచి.

సామిగాడి వళ్ళు హూనమైంది. ఎప్పుడో స్పృహ పోయింది వాడికి. శరీరంమీద ఎర్రటి వాతలు — పెద్దవాళ్ళకి సైతం కళ్ళనీళ్ళు తెప్పించేయి. కొరడాతో ఛెళ్ళు, ఛెళ్ళుమని వాణ్ణి కొడుతుంటే చిన్నపిల్లలు ఆ అమానుషం చూసి భయంతో ఏడుపు లంకించుకున్నారు. సామిగాడి తల్లి యాదమ్మ ఆ ఘోరం చూళ్ళేక స్పృహ కోల్పోయింది.

రామిరెడ్డి దృష్టి—గూడెం ప్రజలమీదకు మళ్ళింది. వాళ్ళంతా ఒక జట్టుగా ఊరి ప్రజలకి దూరంగా నిలబడి వున్నారు.


"...చూసేరుగా! మళ్ళీ ఇట్టాంటి పని ఎవుడన్నాచేసినాడంటే — ఈ సారి ప్రాణాల్తో వదల్ను. ఒళ్ళు దగ్గరెట్టుకుని బ్రతకండి.. వెళ్ళండి.." హూంకరించేడు. సభ ముగిసింది. జనం తిరుగుముఖం పట్టేరు. రామిరెడ్డి ఇంట్లోకి వెళ్ళిపోయాడు. క్షణాల్లో ఆ ఆవరణంతా ఖాళీ అయింది. పోచయ్య కొడుకుని దగ్గరకు తీసుకొని, ఒళ్ళంతా తడిమి, తడిమి ఏడ్చాడు. రామిరెడ్డి ఇంట్లోంచి, రేడియోలో ప్రాంతీయ వార్తలు విన్పిస్తున్నాయి.

"..తమ ప్రభుత్వం బడుగువర్గాల శ్రేయస్సుకోసం కంకణం కట్టుకుందని ముఖ్యమంత్రి తెలిపేరు.."

కొడుకుని భుజానికెత్తుకుని, అక్కడ్నుంచి కదిలేడు పోచయ్య.. రామిరెడ్డి ఇంటిగోడల్నిండా పోస్టర్లే. సాంఘిక సంక్షేమ శాఖ వారివి...

"..అంటరాని తనం నేరం.. అస్పృశ్యత పాపం..
హరిజనుడెవరో కాదు.. మన అమంగు సోదరుడే.."

నూకలపల్లిలో గాంధీగారి శిలావిగ్రహం వుంది. దానిలాగానే మట్టికొట్టుకుని పోతున్నాయి — ఆ ఊరి హరిజనుల బ్రతుకులు.. ఎండవానల బారినుంచి ఆ



జవాబు


"నాతో మాట్లాడ్తున్నప్పుడు ప్రతి మాటకు ముందు 'సర్' అని అనాలి" మొదటి క్లాసులోనే పిల్లల్ని హెచ్చరించాడు టీచర్.

పిల్లలందరూ తలలూపారు.

"నీపేరేంటి" వో పిల్లాణ్ని అడిగాడు.

"సర్ రాబర్ట్" ఠక్కున జవాబిచ్చి కూర్చున్నాడు.

—ఆరెల్.లావణ్య (సికిందరాబాద్)





## అందుకే

"భూమి గుండ్రంగా వుందని ఎలా చెప్తావ్?" టీచర్ అడిగింది పింకీని.

"మా నాన్న అంటారు భూమి గుండ్రంగా వుంటుందని. మమ్మీ కూడా అలానే అంటుంది. మీరు అదే అంటారు. కాబట్టి భూమి గుండ్రంగానే వుంటుందని చెప్పగలను" చెప్పింది పింకీ.

—ఆర్ఎల్.లావణ్య
(సికిందరాబాద్)

నిగ్రహానికి రక్షణ లేనట్లే — ఆ బడుగు వర్గాల బలహీనుల కూడా అగ్రవర్ణాలవారి ఆగ్రహావేశాలకి గురికాక తప్పడంలేదు.

* * *

".. లాభంలేదురా.." సామిగాడి పరిస్థితి చూసి పెదవి విరిచేడు ఆచారి. నాటు వైద్యుడు. ఏవో పసరు మందులు పోసి — ఆ ఊరి ప్రజల ఆరోగ్య సమస్యల్ని పరిష్కరిస్తుంటాడతను. సామిగాడు మూసినకన్ను తెరవ లేదు. ఒళ్ళు కాలిపోతోంది. మూలుగుతున్నాడు. కలవ రిస్తున్నాడు. ఉండుండి ఉలిక్కి పడుతున్నాడు. ఉలుకు, పలుకు లేకుండా అచేతనంగా పడివున్నాడు.

"..ఆలస్యం చేయడం మంచిదికాదురా! తొందరగా టౌనుకి తీసుకెళ్ళు.."

"..దబ్బిచ్చుకుంటాను సామీ!... తమరే ఏదో ఒక మందిచ్చి, వీణ్ణి మంచిగా చెయ్యండి.."

".. డబ్బు కోసం కాదురా! .. నేను చిప్పహోయుణ్ణి. నా పరిస్థితి వర్ధంచేసుకో.." చెప్పాడు. ఆచారి బాధపడుతూ. ఇలాంటి సందర్భాల్లో అతను వైద్యంచేస్తే — రామిరెడ్డి కోపానికి గురికావలసి వుంటుంది. తత్ఫలితంగా మరో ఊరెళ్ళి బతుకు తెరువు కోసం పాట్లు పడాల్సి వుంటుంది.

పోచయ్య అంతవరకూ మాకలపల్లి పొలిమేరలే దాటలేదు. కష్టమో, సుఖమో. అక్కడే బతుకు గడిచి పోతోంది. ఇప్పుడు ఒక్కడే 'టౌన్'కి వెళ్ళాలంటే...? ఆచారి అతనికన్ని విషయాలు వివరించి, ధైర్యం చెప్పి, ప్రయాణం కట్టించాడు. తమా వస్తానంది యాదమ్మ. కాని.. వెళ్ళేది కొత్తచోటు.. అక్కడ పరిస్థితి ఎలా వుంటుం దో? ఆమెని సమాధానపరచి కొడుకుని భుజానవేసుకొని, బయల్దేరాడు పోచయ్య. రోడ్డుమీద ఎంతోసేపు ఎదురుచూస్తూ నిలబడ్డ తర్వాత ఓ ఎర్రి బస్సొచ్చి ఆగింది. పోచయ్యతో పాటు మరో ముగ్గురు, నలుగురెక్కారు. బస్సు ప్రయాణం పోచయ్య జీవితంలో అదే మొదటిసారి. టిక్కట్టు తీసుకునే పద్ధతి గురించి అతనికి తెలియక పోవడంలో ఆశ్చర్యమేముంది?.. తన దగ్గరువ్న చిల్లర డబ్బులు మొత్తం కండక్టరు చేతిలో పోసేడు. అతను రెండు రూపాయలు తీసుకొని ఒక రూపాయి టిక్కట్టు కొట్టాడు.. అదీ ఓ పాసింజర్ దగ్గర దిగేటప్పుడు అడిగి తీసుకొన్నది. వెనకసీట్లో ఖాళీ వుంటే వెళ్ళి కూర్చున్నాడు పోచయ్య.

"..బాబూ! బస్తీ ఇంకెంత దూరం..?" ముందుసీట్లో ఓ నాగరిక శాల్తీని అడిగేడు పోచయ్య .

"బస్తీ అంటే టౌన్... యామైకరక్టు?.. బహుత్ దూర్ హై.." తనకున్న వివిధ భాషల పరిజ్ఞానాన్ని ప్రదర్శించేడు ఆ వ్యక్తి. పోచయ్యకి మాత్రం ఏమీ అర్థంకాలేదు.

"సరే బాబూ! బస్తీలో బస్సాగినాక, కూత్త సెప్పండి బాబూ! ఆడ దిగిపోతా.."

"అదే ఆఖరి స్టేజీనయ్యా? ఎవ్వరూ చెప్పకున్నా నువ్వే అక్కడ దిగిపోతావు.." మళ్ళీ పేపరులో తలదూర్చింది ఆ శాల్తి.

గంట సేపటికి తర్వాత — 'టౌన్' అని వ్యవ హరించబడే ఆ తాలూకా కేంద్రంలో ఆగింది బస్సు.

పోచయ్య బస్టాండులోంచి, రోడ్డుమీదకి కొచ్చాడు. నూతిలో కప్పకి పిల్లకాలవే మహాసముద్రం.. రిక్షాలు..సైకిళ్ళు ఒకటే,అరా బస్సులు లారీలతో.. కొంచెం రద్దీగా వున్న ఆ ఊరు — కలకత్తా మహానగరంలా తోచిందతనికి. వాళ్ళని, వీళ్ళని అడుగుతూ ధర్మాసుపత్రికి చేరేసరికి ఇంకో గంట గడిచింది. అక్కడ బల్లలమీద రోగుల 'క్యూ' చాంతాడంత పొడవుంది. సామిగాడి పరిస్థితిలో మార్పేమీ లేదు. మధ్య మధ్య డొక్కలెగరేస్తున్నాడు. పోచయ్యకి మనసులో ఆందోళన ఎక్కువయింది. 'సామీ.. నా బిడ్డణ్ని సల్లగా సూడు.. అన్నేయం చెయ్యబోకు'.. దేవుడికి విన్నవించుకున్నాడు. తీరా తనవంతు వచ్చి, డాక్టరు గదిలోకి వెళ్తుంటే ఓ ఆటంకం.. డాక్టరుగారి ఆడ స్నేహితురాలు అప్పుడే కారుదిగి కులుకుతూ హొయలొలుకుతూ ఆయన గదిలోకి వెళ్ళింది. అంతే ఆయనగారు 'విధి నిర్వహణ'ని పక్కకు పెట్టారు. లోపట్నుంచి కిలకిలా నవ్వులు హాస్యాలు.. సరాగాలు.. వాళ్ళ సరస, శృంగార సంభాషణ బయటున్న రోగులకి 'రన్నింగ్ కామెంటరీ'లా విన్పిస్తూనే వుంది. కాంపౌండర్ కూల్‌డ్రింక్స్ తేవడానికి పరుగెత్తాడు. అతని తొందర, అందులో మిగిలి తనకు దక్కే చిల్లరకోసం. ప్రియురాలికి సకల మర్యాదలూ చేసి ఆవిణ్ణి కారెక్కించి సాగనంపేక అప్పుడు తాపీగా 'డ్యూటీ'ని కొనసాగించేడు డాక్టర్. పోచయ్యని లోపలికెళ్ళమన్నాడు కాంపౌండరు. అప్పుడు గమనించేడు పోచయ్య — ఇంక ఆ అవసరంలేదని.. తన చేతుల్లో వున్నది ప్రాణంలేని కట్టె అని.. అంతకు కొద్ది క్షణాల క్రితమే సామిగాడు తుదిశ్వాస వదిలాడని...

".. త్వరగా వెళ్ళవయ్యా లోపలికి.." కాంపౌండరు విసుగు.. పోచయ్య గిరుక్కున వెనుదిరిగి హాస్పిటల్ మెట్లు దిగేడు. విషయం అర్థమై — భయంగా చూసేడు కాంపౌండరు.. పోచయ్య నోరు విప్పి ఏమీ అనలేదు. కాని అతను చూసిన చూపు చాలు.. సిగ్గుతో తలదించుకోడానికి. అభిమానం వుంటే — ఉరేసుకు చావాలి.

కొడుకు శవాన్ని పదిలంగా భుజంమీద పెట్టుకుని, రోడ్డుమీద నడుస్తున్నాడు పోచయ్య. నిబ్బరంగా.. నిగ్రహంగా ఎక్కడో మైకులోంచి ఓపాట గాలిలోంచి తేలివ వస్తూ చెవినపడుతోంది. ".. జన్మమెత్తితిరా.. అనుభవించితిరా బతుకు సమరంలో పండిపోయితిరా.." ఘంటసాల గళం విషాద గంభీరంగా ఆలపిస్తోంది. ఎలక్షన్ల ప్రచారం ముమ్మరంగా జరుగుతోంది. గోడలన్నీ రాతలతో నిండివున్నాయి. రెండు ప్రధాన పార్టీలు ఓట్లు గెల్చుకోడానికి, అధికారం చేజిక్కించుకోడానికి సంకుల సమరం కొనసాగిస్తున్నాయి.. ఓ అభ్యర్థి చిన్నసైజు బహిరంగ సభలో ఉపన్యసిస్తున్నాడు.

"ప్రజలారా! ఇప్పుడు అధికారంలో వున్నది మా పార్టీయే! .. మా పాలనలో మీకు సుఖ శాంతులున్నాయి. మీరెంత హాయిగా బతుకుతున్నారో నేను చెప్పనక్కరలేదు..
పేద ప్రజల సంక్షేమం కోసమే మేం అంకితమవుతాం.
మీ అభివృద్ధికోసం మేం పాటుపడతాం.
మీకు మంచి జీవితాన్నివ్వడమే మా ధ్యేయం.."

పోచయ్య నేరుగా బస్టాండ్ చేరుకున్నాడు. ఓ బస్సు సిద్ధంగా వుంది. ఎక్కి కూర్చున్నాడు. 'కమిషన్' డబ్బులతో సుష్టుగా తిని, బస్సెక్కారు డ్రైవరు, కండక్టరు. టిక్కట్లు ఇవ్వసాగేడు కండక్టరు.. పోచయ్య దగ్గరికొచ్చాడు.. అతని ఒడిలోవున్న సామిగాడ్ని అనుమానంగా చూశాడు. అబద్ధమంటే తెలియని పోచయ్య.. "నా కొడుకు బాబూ.. సచ్చిపోయుండు.." అని చెప్పాడు. అంతే ఆ తప్పుకి బస్సులోంచి



దించివేయబడ్డాడు పోచయ్య.. లంచాలివ్వడం గురించి కూడా తెలీదతనికి.. మరోపదినోటు కండక్టరు చేతిలో పెడితే ఆ బస్సు దిగే పరిస్థితి వచ్చేది కాదు.. ఏం చేయాలో అర్థం కాలేదు. నూకలపల్లి చేరుకోవడం ఎలా..? టాక్సీలు ఆగి వుంటే వెళ్ళి కనుక్కున్నాడు. యాభయి ఇస్తే వస్తామన్నారు. దురదృష్టం.. తనదగ్గర అంత డబ్బు లేదు. ఎందర్నో అడిగేడు.. ఓపిగ్గా తన కథంతా వివరించేడు. చేతులు జోడించి బ్రతిమాలేడు. నిష్ప్రయోజనం. ఆశచావక, ఆఖరి ప్రయత్నంగా ఓ టాక్సీ అతణ్ణి సమీపించాడు. అతను యువకుడు. సన్నగా, పొడవుగా వున్నాడు. గడ్డం పెరిగింది. కళ్ళు సూదుల్లా ఓ వింతకాంతిని వెదజల్లుతున్నాయి.

".. అన్నా! వీడు నా కొడుకు. ఆయుష్షు తీరి పైలోకాని కెళ్ళిపోయిండు. నాదగ్గర ఇరవై రూపాయలు వున్నాయి. ఇవి తీసుకొని నన్ను నూకలపల్లి చేర్చి పుణ్యం కట్టుకో..." కంట్లోంచి కొన్ని అశ్రుకణాలు జారి కిందపడ్డాయి. ఆ టాక్సీ అతని మనసు ఆర్ద్రమయింది.

"తమ్ముడూ! నాకు పెళ్ళాం బిడ్డలున్నారు. నీ కష్టం అర్థం చేసుకోగలను. కాని ఈ టాక్సీ నా సొంతం కాదు. అవకాశముంటే నీ దగ్గర పైసా తీసుకోకుండా నిన్ను మీ ఊరు చేర్చాలనుంది నాకు.." అంటూ తన అసహాయత గురించి చెప్పాడు. పోచయ్య దిగులుగా ముందుకెళ్తుంటే పిలిచేడతను..

"చూడు తమ్ముడూ! ఓ మార్గం చెప్పనా..?" అన్నాడతను.

"ఏమిటది...?" పోచయ్యలో ఆశ పుట్టింది..

"నీదగ్గర నగదు డబ్బు సరిపోనూ లేదంటున్నావు. ఆ తక్కువైన మొత్తానికి నీ చేతులకున్న రెండు 'కడియాల్లో' ఒకదాన్ని ఇస్తే నేను సర్దుకుంటాను..." చెప్పాడు. పోచయ్య ఒప్పుకున్నాడు. అవి వెనకటి కాలంలో తయారైన లోహపు కడియాలు.. తమ పూర్వీకుల జ్ఞాపక చిహ్నాలు.. తరతరాలుగా ఒకరినుండొకరికి సంక్రమిస్తూ వచ్చేయి. వాటిని తన తండ్రి తన చేతులకు తొడిగేడు. తను తన కొడుక్కి అప్పగించాలి. కాని వాడు లేడు. ఇక వాటి అవసరమే ముంది?... పోచయ్య డబ్బుని, ఒక చేతి 'కడియాన్ని' తీసిచ్చాడు. టాక్సీ వెనక సీట్లో కొడుకు శవాన్ని పెట్టుకుని, కూర్చున్నాడు. టాక్సీ కదిలింది.

"..అసలు ఎలా చనిపోయాడు, నీ కొడుకు..?" విషయం తెలుసుకుందామని అడిగేడతను. క్లుప్తంగా.. మూడు ముక్కల్లో జరిగింది చెప్పాడు పోచయ్య.

"..వాళ్ళు మనుషులా? రాక్షసులా??" అంటూ ఆవేశపడ్డాడు టాక్సీ అతను. "..కన్నతండ్రివై వుండి నీ కళ్ళముందే ఇంత ఘోరం ఎందుకు జరగనిచ్చావు తమ్ముడూ.." అడిగేడు.

"ఏం చేయాలన్నా! వాళ్ళు పెద్దోళ్ళు.. మనం పేదోళ్ళం.."

"ఈ పిరికితనమే పనికిరాదు. తిరగబడాల తమ్ముడూ! ఎదిరించాలి. వాళ్ళ దౌర్జన్యాలని ఎందుకు భరించాలి..? ధనగర్వం అధికార బలంతో విర్రవీగుతూ నీలాంటి వాళ్ళ మీద అధికారం చలాయించే ఆ విషసర్పాల కోరలు పీకి వెయ్యాల్సిందే.." అతనిలోని విప్లవ భావాలు భగ్గుమని, ఆకాశపుటెత్తుకి మంటల్లేచాయి. అతను ఎం.ఎ గోల్డ్ మెడలిస్టు. ఉద్యోగ ప్రయత్నాల్లో విసిగిపోయాడు. లంచం, రికమండేషను. వీటిలో ఏదో ఒకటి లేకుండా ఇంటర్వ్యూలకి పోవడం శుద్ధ దండగ. అడుగడుక్కి లోపభూయిష్టంగా తయారై కుళ్ళుపట్టిపోయిన ఈ వ్యవస్థంటేనే అతని కసహ్యం ఏర్పడింది.

టాక్సీ గమ్యం చేరింది. పోచయ్య దిగేడు. అతను కూడా దిగి భుజం తట్టాడు ఓదార్పుగా. ధైర్యం చెబుతున్నట్లుగా. సూర్యుడు పడమటి కొండల్లోకి దిగిపోతున్నాడు. చీకటి సమాయత్తమవుతోంది తన ఆధిపత్యం నిరూపించుకోడానికి — మెజారిటీ ప్రభుత్వాన్ని కూలద్రోసి దొడ్డిదారిన గద్దె నెక్కాలని తహతహ లాడే రాజకీయ నాయకుడిలా.

పోచయ్య నడుస్తున్నాడు.. అలవాటైన దారిలో.. అడుగులు వేగంగా పడుతున్నాయి. అతని రెండు చేతులమధ్య నిర్జీవమైన సామిగాడి శరీరం..

పోచయ్య వాలకం విలక్షణంగా వుంది. గడ్డం పెరిగి, జుట్టంతా చిందరవందరగా రేగి.. ఎరుపెక్కిన కళ్ళు అగ్ని కణాల్ని వర్షిస్తున్నట్టు తీక్షణంగా. అతడి కుడిచేతికున్న కడియంలోని మృగరాజు బొమ్మ — అతని పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. కడియంలేని ఎడమ చేతి భాగంలో సామిగాడి తల వుంచి పడుకోపెట్టుకున్నాడు. అతని కాళ్ళు నేరుగా స్మశానంలోకి దారితీశాయి.. ఆ ప్రదేశమూ అతనికి కొత్తకాదు. పైగా ఓ విధమైన 'అటాచ్‌మెంట్'కూడా ఉంది. పెన్షియర్‌గా పనిచేసే ఉద్యోగికి తన ఆఫీసుపట్ల ఎలాంటి పవిత్ర భావన వుంటుందో అలాంటిదే పోచయ్యకీ వుంటుంది. అవును.. ఆ ప్రదేశంలోనే అతనికి జీవనాధారం లభిస్తుంది. స్మశానం అతని కార్యాలయం. చావుల సంఖ్యమీద అతనికి రాబడి వుంటుంది. యాంత్రికంగా గొయ్యి తవ్వేడు. ఆ పనికి అలవాటు పడ్డాయి అతని చేతులు. పసితనంలో తన భుజాలమీద నిద్రపోయిన కొడుకుని నెమ్మదిగా వాడికి నిద్రాభంగం కలుగకుండా పక్కమీద పడుకోబెట్టే వాడతను. ఇప్పుడూ అలాగే.. నెమ్మదిగా గోతిలోకి పడుకోబెట్టాడు.. అయిపోయింది. రుణం తీర్చుకుని వాడు శాశ్వతంగా తనకి దూరం కాబోతున్నాడు. ఉవ్వెత్తున ఎగసిపడింది దుఃఖపు కెరటం. చావు అతని జీవితంలో ఓ భాగం.. అయినా కానీ.. సమాధాన పడలేక పోతున్నాడు, కుడిచేతికి మిగిలివున్న కడియం తీసి, కొడుకు శవంమీద పెట్టాడు.. కొన్ని క్షణాలపాటు తదేకంగా చూసి, మనసు గట్టిపరచుకుని గుండె రాయిచేసుకొని పిడికెడు మట్టి తీసి గోతిలోకి విసిరేడు.. వాడికి గోరుముద్దలు తినిపించిన చేతులే ఇప్పుడు గోతిని మట్టితోనింపు తున్నాయి. మట్టిలో కలిసిపోయాడు సామిగాడు. అప్పుడు అక్కడికి చేరుకుంది యాదమ్మ — గోడు, గోడున విలపిస్తూ, గుండెలు బాదుకుంటూ.. ఎవరి ద్వారానో ఆమెకి విషయం తెలిసి, పిచ్చిదానిలా పరుగెత్తుకొచ్చింది. అయినా లాభం లేకపోయింది. ఆఖరి చూపైనా అందలేదు. ఆ గోతిమీద పడి పొర్లి, పొర్లి ఏడ్చింది. పోచయ్య ఆమెని లేవదీసి అక్కడ్నుంచి నడిపించుకెళ్ళాడు. ఆమెను ఓదార్చే శక్తి తనకి లేదు. తన మనసులో అంతకంటే ఎక్కువే వుంది దుఃఖం... బాధ... తనకీ కావాలి ఓదార్పు, ఊరడింపు... లేక లేక పుట్టిన మగనలుసుని పోగొట్టుకోవడంతో వారి జీవితాల్లో స్తబ్దత.. శూన్యం...

రోజులు గడుస్తున్నాయి..

కొడుకులేని లోటు స్పష్టంగా కన్పిస్తోంది. ఎంత ప్రయత్నించినా మరచిపోలేక పోతున్నాడు. సమాధాన పడలేకపోతున్నాడు. పగలు.. రాత్రి. ప్రతిక్షణం వాడి జ్ఞాపకాలే.. తన కళ్ళముందే వాణ్ణి చావు దెబ్బలు కొట్టారు. పసివాడని కూడా చూడకుండా గొడ్డుని బాదినట్లు బాదేరు. ఈ అయ్య చూస్తూ ఊరుకున్నాడని.. అడ్డు రాలేదని కోపగించుకుని వెళ్ళిపోయావా బాబూ.. అని కన్నీరు పెడుతూ వుంటాడు పోచయ్య. తనలో తానే కుమిలిపోతూ వుంటాడు.

అవును మరి....




## క్రికెట్

"క్రికెట్ గురించి రెండు వాక్యాలు చెప్పరా రామూ" అడిగారు మాష్టారు.

"వర్షంవల్ల ఆట డ్రా అయింది" ఠక్కున చెప్పి కూర్చున్నాడు రాము.

—ఆరెల్. లావణ్య
(సికిందరాబాద్)





## ఎలుకలు

"ఏంటే... మీ ఇంట్లో అసలు ఎలుకలుండవా?" అడిగింది రమ లలితను ఆశ్చర్యంగా.

"ఉండవు. మా ఇంటికి ఆ పక్క ఈ పక్క చిల్లరకొట్లుకదా!" మెల్లిగా చెప్పింది లలిత.

—మండ పద్మావతి (విజయవాడ)

అతనొక 'పొలిటీషియన్' అయివుంటే — ధర్నాలు, సత్యాగ్రహాలు జరిపి, ఆందోళనలు నిర్వహించి తనకి జరిగిన అన్యాయానికి నిరసన తెలియజేసేవాడు!

పోనీ.. అతను బాగా చదువుకున్న 'స్కాలర్' అయుంటే — ఈ సంఘటనని యధాతథంగా పత్రికలకెక్కించి పదుగురికీ ఈ విషయం తెలిసేటట్లు చేసేవాడు!!

అతనొక ట్రేడ్ యూనియన్ లీడరన్నా అయుంటే మంది, మార్బలంతో ఆర్భాటంచేసి, తన ఆవేశం ప్రదర్శించుకునేవాడు.

ఇవేవీ కాని అతను — ఓ సామాన్యుడు. నిరక్షరాస్యుడు. లోకజ్ఞానం లేదు. రాజకీయాలు తెలియవు. రాజ్యాంగం గురించి వినలేదు. ప్రాథమిక హక్కుల పరిజ్ఞానం అసలేలేదు. న్యాయస్థానాల ఉనికే తెలీదతనికి.

తనకింత అన్యాయం జరిగినా, ఓ చిన్న కారణంతో తన జీవితంలో ఆనందాన్ని ఛిన్నాభిన్నంచేసి — సంతోషాన్ని సమూలంగా తుడిచివేసినా అతను ఆవేశపడలేదు. ఎవర్నీ నిందించలేదు. ప్రతీకారం తీర్చుకుంటానని కళ్ళు ఎర్రజేసి మారణాయుధాలు చేతపట్టి ఆవేశపు ప్రతిజ్ఞలు వెయ్యలేదు.

కాని.. తన నిరసనను మౌనంగా తెలియజేశాడు. ఊరి పెద్దలంతా కలసి తన మీద జరిపిన దాడిని — ఓ కొత్త పంథాలో ప్రతిఘటించేడు.. ఓ కొత్త పద్ధతిలో వారి దౌర్జన్యానికి ఎదురు సవాలు చేశాడు. ఏమిటది? పోచయ్య తన గుడిసెలోనే కాలం గడుపుతున్నాడు. కాలు కదిపి ఎటూ వెళ్ళడం లేదు. తన 'వృత్తి'ని వదిలేశాడు. ఏమిటసలు అతని వృత్తి..? దిక్కు మొక్కులేని వాళ్ళ శవాలని స్మశానానికి తరలించి దహన సంస్కార కార్యక్రమం పూర్తిచేయడం, మృత్యువు వాతపడిన పశువులు, జంతువుల కళేబరాలని దుర్గంధం రాకుండా సకాలంలో తొలగించడం.. మొదలైనవి. ఆ రకమైన వల్లకాటి పనులు చేసేది ఆ ఊరంతటికీ అతనొక్కడే.. ఇప్పుడు తను కూడా ఆ పని చేయడంలేదు. ఫలితంగా నూకలపల్లి గ్రామంలో ఎన్నో సమస్యలు.. ఇబ్బందులు.. కరువుమూలంగా పశువులు చనిపోతున్నాయి. కాని.. వాటిని తొలగించే నాథుడు లేక భరించలేని దుర్వాసన ఏర్పడి ప్రజల్లో కొత్త కొత్త రోగాలు వ్యాపించసాగేయి. అలాగే బీదా, బిక్కి శవాలు.. వాటికి అంత్యక్రియలు జరగడంలేదు. మొత్తానికి ఆ గ్రామప్రజల జీవితం దుర్భరంగా తయారైంది. మొదట్లో ఆ గ్రామ పెద్దలు ఈ విషయానికంత విలువివ్వలేదు. వాడు కాకపోతే మరోడు. డబ్బులు పారేస్తే వాడి తాత దిగొస్తాడు.. అని తేలిగ్గా భావించారు. కానీ అలా జరుగలేదు. పోచయ్యకి ప్రత్యామ్నాయంగా.. ఆ పని చేయటానికి ఎవ్వరూ ఒప్పుకోలేదు. ఎంత డబ్బాశ చూపినా ఏ ఒక్కరూ ముందుకి రాలేదు. 'మేం చెయ్యం' అని ఖచ్చితంగా చెప్పేశారు. పోచయ్యకి అన్యాయం జరిగిందని వారికి తెలుసు. అందులో తమ బాధ్యత కూడా ఉంది. తాము ఐకమత్యంగా వుండి ఒక మాట మీద నిలబడి వుంటే ఇలా జరిగేది కాదు. పోచయ్య చేస్తున్న 'ప్రతిఘటన'కి వారు ఈ రకంగా తమ మద్దతుని తెలిపేరు. పోచయ్య ఒక అతి సామాన్య మానవుడే కావచ్చు. కాని.. అతని 'ప్రతిఘటన' అసాధారణమైనది. ఇంట్లో కూర్చుని ఆజ్ఞలు జారీచేస్తూ కావలసిన మనుషుల్ని కాళ్ళ దగ్గరికి రప్పించుకుంటూ రాజరికం చెలాయిస్తున్న రామిరెడ్డి — కాళ్ళకి పనిచెప్పి పోచయ్య ఇంటిని వెదుక్కుంటూ 'హరిజనవాడ'లో కాలుపెట్టక తప్పలేదు. రామిరెడ్డి కిప్పుడు పోచయ్యతో అవసరం ఏర్పడింది. గడచిన రాత్రి అతని గమిడిగేదె ఒకటి రోగమొచ్చి చచ్చింది. పోచయ్య పూనుకుని దాన్ని అక్కణ్ణుంచి తరలించాలి. అతని కోసం మనుషుల్ని పంపేడు కాని — ఫలితంలేదు. రామిరెడ్డి వచ్చే సమయానికి — పోచయ్య తన గుడిసె ముందు వేపచెట్టు క్రింద నులక మంచంమీద కాళ్ళు బారజాపుకుని, కళ్ళు మూసుకుని పడుకుని వున్నాడు. రామిరెడ్డి తటపటాయించాడు కాస్సేపు. "ఒరే.. పోచయ్యా.." గొంతులో మృదుత్వాన్ని నింపుకొని పిల్చాడు. అవసరమైతే "ఏమండీ.. పోచయ్యగారూ.." అని పిలవడానికైనా సిద్ధంగానే వున్నాడతను. నెమ్మదిగా, నింపాదిగా కళ్ళు తెరిచేడు పోచయ్య. ఎదురుగా రామిరెడ్డి .. పోచయ్య లేవలేదు. కాలుమీద కాలువేసుకొని పడుకున్నాడు. అతని మోకాలి మడత లోంచి దీనంగా కన్పిస్తోంది రామిరెడ్డి ముఖం. అతను మరికాస్త క్రిందికి దిగొస్తూ అన్నాడు... "చూడు పోచయ్యా. పోయినవాళ్ళ గురించి బాధపడి ప్రయోజనంలేదు. మర్చిపోవడానికి ప్రయత్నించాలి.." అంటూ ఏదేదో చెప్పబోయాడు.

"థూ నీయవ్వ! సిగ్గులేని పుటక!" పోచయ్య కాలుపైకి లేచి డొక్కలో ఒక తన్ను తన్నింది. తననేమో అని రామిరెడ్డి ఉలిక్కిపడ్డాడు. కాని కాదు తోకాడిస్తూ తన కాలు నాకుతున్న కుక్కని అన్నాడతను. కాని.. ఆ మాటల్లో భావం తనను ద్దేశించిందేమో!

రామిరెడ్డి వెనుతిరిగి వెళ్ళిపోతున్నాడు.

ఇంకా ఏ మొహంతో అతడ్ని బతిమాలాలి..?

అసలు అతని ముందు నిలబడాలంటేనే మొహం చెల్లడంలేదు..

భారంగా బరువుగా ముందుకి సాగిపోతున్న రామిరెడ్డిని చూస్తుంటే — పోచయ్యకి ఒళ్ళు మండసాగింది.

బంగారంలాంటి నా బిడ్డణ్ణి పొట్టన పెట్టుకున్నావ్ కదరా!

మా బతుకుల్ని చీకటిచేసి, బతికున్న శవాల్ని చేశావు కదరా మమ్మల్ని!!

నువ్వే కాదురా — మీ జాతే అంత! మమ్మల్ని చంపుకు తినడవే మీ పని..!!

మీరా గొప్పోళ్ళు..? థూ.. మీ బతుకులు చెడ! మీ ముఖాన ఖాండ్రించి ఊసినా మీకు సిగ్గులుండవు. మా రక్తం పీల్చి తాగే జలగలు మీరు! మీ ఆశలకి అంతెక్కడదిరా..? పాకీ దొడ్లెంబటి తిరిగే ఊరపందికి — మీకు తేడా ఏమిట్రా..!! దేవుడు మీకు పొరపాట్న మనిషి జన్మనిచ్చి వుంటాడు... పోచయ్య స్వగతంలో ఆవేశం 'లావా' లా పొంగుతోంది.

అంతలో దూరంగా ఓ దృశ్యం అతని దృష్టినాకర్షించింది.

పోచయ్య ఇంటిముందు కొన్ని ఎకరాల వరకు ఖాళీ జాగా వుంది. ఆ ప్రదేశం నిండా రాళ్ళు, రప్పలు, సేద్యానికి అనువైంది కాదు కాబట్టి — అలా వదిలేయబడింది. ఆ మైదానంలో పిచ్చిగా పరుగులు తీస్తున్నాడు రామిరెడ్డి.. ఎటుపడితే అటు ఉరుకుతున్నాడు. క్రింద పడుతున్నాడు.. లేస్తున్నాడు.. మళ్ళీ పడి.. లేచి.. మళ్ళీ పడి.. ఎందుకని? ఓ పొగరుమోతు పోట్లగిత్త.. ఆవేశంగా.. రంకెలు వేస్తూ.. అతని పేగులు చీల్చడమే తన లక్ష్య మన్నట్లు విడవకుండా అతని వెంట పడుతోంది. చూడబోతే అది చాలా పట్టుదలగా వున్నట్లుంది. రామిరెడ్డికి తప్పించుకునే అవకాశమివ్వడం లేదు. అక్కడిక జనసంచారమే లేదు. ఈ సంగతి ఒక్క పోచయ్యకి మాత్రమే కన్పిస్తోంది. రామిరెడ్డిలో ఓపిక నశిస్తోంది.. బలిష్టంగా వున్న ఆ ఎద్దు విజృంభించి, కాళ్ళతో దుమ్మును పైకి లేపుతూ — అతని మీదకు ఉరుకుతోంది.. జరగవలసింది జరిగి తీరుతుంది.. అంతే! ❋

